అంతకన్నా ముఖ్యమైన విషయం—వీడికి వాడడిగినంత ఇవ్వనిరోజు కాఫీ ఎవళ్ళూ త్రాగే వాళ్ళుగాదు. ఆ నమ్మకం ఈనాడు పనిచేయదేం?

అదే ఆ నాస్తికులధీమా! చచ్చినపాము కరుస్తుందా?

ఐనా అవి పకోడీలు, ఇడ్డెన్లు కాని ఏమన్నా వెండా? బంగారమా? కాగితమా? పదార్థంకావి!

ఇప్పుడు వాణ్ణి కనికరిస్తే ఖర్చయ్యేది డబ్బు. పకోడీలుగావు—బండిబాడుక్కేను, అస్పత్రిబిల్లులకున్నూ,

నమ్మకంలోనేఉంది ఎదైనా. ఒక్కొక్కప్పుడు నమ్మకం ఏడిస్తే, కాటెయ్యని బల్లి కాటేసిన పామంతపని చేస్తుంది!

నల్లకారు చేసిన దురంతానికి ఎవ్వరూ చెయి చేసుకోలేదు ఇంకా.

నాచుగడ్డాం ధాహమంది.

మరో సోడాయేకాని—బండెక్కించటంగాని, అస్పత్రిలో జేర్పించటంగానిలేదు.

కిమ్మనాస్తి! ఖిమ్మనాస్తి! పెరుగుతూన్నగోడ బక్కరాయికి (మనిషికి) చలనంలేదు. దృశ్యాన్ని తముచూస్తే ఏమైనట్టు—దారినపోయే నాపకాణ్ణుంచి పాపవరకు చూడాల్సిందే—మరి సంఘీభావం.

డబ్బుతో ఏపని కానినాడు సంఘీభావం నిమిషాల్లో రాదు:

నాచుగడ్డాం తలనుండి కుంకుమ నీళ్ళు నయగరా నీర్లా వస్తున్నాయ్.

మాట పడిపోతుతీది.

ఎవ్వరికీ జాలి కలగలేదు — చివరికి వీణ్ణి ఆధారం చేసుకొని, వీడిమీద పోలేరమ్మ మీద ఉంచినంత నమ్మకముంచి—వీడిచేతికి పదార్థాలిచ్చి తినమని లాభాలుతీసిన ఆహోటలుయజమాన్లయినా—వొక్ఖరూ పలకరు తొణకరు.

ఎదురూగ్గాఉన్న ప్రదర్శనకు తగలపెట్టకపోతే నాటకం చూడకపోతే—అవంటే ఏమిటో ఎరగని ఒకదరిద్రుణ్ణి అపాయం నుంచి రక్షించగూడదూ.

రుచుల్ని చంపుకోటం ఆత్మబలౌతుందేం?

పోనీ, అట్లాగైనా, వాడు కనీసం బండిబాడుగ్గ ఇచ్చినవాడు; చేరడేసిమ్ముక్తిని పావలాతో కొనుక్కోవచ్చుగా!

అదంతా పుణ్యాలకి వెచ్చించేడబ్బా?

పుణ్యాలకి వెచ్చించేది — మొన్నటికూడూ, నాలుగురోజుల క్రితం బారూగాని.

పాపం చెప్పాడొకాయన — ఒక విధంగా నాలుగు బజార్లూ తెలిసిన వొకసంస్కర్త.

"వీడివల్ల లాభాలు లాగారు. నిజాని కొస్తే వీడు మీ హోటల్లో ఒక్క ఇడ్డెనైనా ముట్టనిరోజు మీకింతనష్టం? దయాశూన్యులయ్యా మీరు"

"సింపతీకి హద్దుంది" ప్రతిహోటల్ యజమానీ జవాబిది—తలన్నా ఎత్తకుండా. ఎందుకెత్తుతారు—సమయానుకూలంగా, నాటకపుకిమ్మత్ లాగాగాని;

"ఏమిటి హద్దు? కుళ్ళినవీ, చెల్లనివీ, మాడువీ, పడనివీ తప్పితే ఇవ్వకూడదనా ధర్మసందేశం?"

—ఈమాటతో ఐసా, పైసా తేల్చుకున్న సంస్కర్త—తిరిగి గోడలో వొక రాయైనాడు.

ఎవ్వరికీ కలగని దయ పోలీసుల బాధ్యతయి తీరింది.

వాళ్ళ ఆలస్యానికైనా కారణం—మీదగా పోయిన 'వాడి'రంగుకారు వొక నాలుగంతస్థుల మేడ వాడిది.

"వాకట్" ఎవరో గొణుగుతున్నారు.

—మరే! కళ్ళుమూసుకో, ధర్మమూర్తివి.

వాడి నిష్క్రమణతో చైనాగోడ బ్రద్దలైంది. విచ్చినమైంది.

వాడి శాశ్వతనిష్క్రమణతోగాని, ధర్మాసుపత్రి విసుక్కోకుండా, శ్వాసపీల్వలేదు.

నాలుగు నిమిషాల్లో పోలీసు స్టాండు నిండుగా మారింది,

నాచుగడ్డాంనెత్తురు రేగే గాలికెగిరే ఇసుకతో....చొక్కావేసుకుంది.

ఆచోటే ఒకచోటా సోడాబండి నిలిపాడు,

మర్నాడొక కాఫీక్లబ్లో ఖూనీ జరిగితే— మేనేజర్ని అరెస్టుచేశారు.

# వింత భావం

శ్రీ కొలను బ్రహ్మానందరావు.

జీవితానికి అవసరమైన స్త్రీని ఎన్నుకునేరోజు. అసలెందుకెన్నుకోవాలో! చూస్తేనే సరిపోయిందా? బజార్లో కొనే ప్రతి వస్తువుని రుచిచూడందే కొనంకదా! మరి జీవితం పొడవునావుండే ఈ ఎన్నికలో ఊరికినే చూసినంతమాత్రాన సరిపోతుందా?

ఆ అమ్మాయిని చూసేప్పటికి కళ్ళు జిగేల్మన్నాయి.

'ఏం చదువుతున్నావమ్మాయ్' అన్నాడు నాతో వచ్చి నాయన.

'ఫోర్తుఫారం....' ఆ గొంతుకలో సప్తస్వరాలు పలికినయ్.

'సంగీతపాడతావా' అన్నాడు.

'పలుకవదేమి—నా—దైవమా....' వెధవ సినిమాపాటలు కాకుండా—చక్కనిది పాడినందుకు ఆయన సంతోషించాడు.

ఆపాటకు నేను మరో ప్రపంచంలో విహరించా....

ఆ పాటలో ఎంతహాయిఉంది. నాబడలికంతా మరపింపజేసింది ఆపాట! అలా నారదుడుకయినా....తుంబురుడుకైనా చేతనవుతుందా?

మాధుర్యమైనకంఠం! ఆ కంఠం తేనెలొలుకుతూ ఉంటుంది. చూస్తుంటే అనేక ఆలోచనలు బయల్దేరినయ్! ఇలాంటివారికి పెళ్ళిచేసి ఎందుకు పాడుచేస్తుంది సంఘం! ఆమెను ఒక పురుషుడిదగ్గర జేర్చి, బానిసగా తయారుచేసి, శరీరసౌకుమార్యాన్ని పాడుచేయాల్సిందే?

గులాబీపుష్పం చెట్టునేవుంటే ఎంత ఆనందంగా ఉంటుంది? మనంకోస్తే, వాసనచూసిపారేస్తే వాడిపోయేదేగా? అదే చెట్టునుంటే ఎంతమందికి ఆనందాన్నిస్తుంది! స్వార్థంకోసం ఒకడుకోస్తే మిగతావారిఆనందం ఏంకాను?....

మేమిద్దరం రోడ్డునపడ్డాం....

"ఏంరా! పిల్ల నచ్చిందా"

"ఆపిల్ల నచ్చకపోతే లోకంలో ఇంకెవదు నచ్చుతారు?"

"అయితే రైటు....లగ్నం పెట్టుకోడమే ఆలస్యం...."

"అంటే....మా యిద్దరికీ ఇప్పుడే పెళ్ళిచేస్తున్నట్టున్నావ్!....ఆపిల్లను చెల్లెలుగా భావించాల్సిందేగాని....భార్యగా చేసుకుని....ఆమె సౌకుమార్యాన్ని నాచేతులారా పాడుచేయలేను...." అన్నా....